తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

ఆదివారం
12 అక్టోబర్ 2025

పేజీలు : 08

## రామప్పలో వరల్డ్ హెరిటేజ్ వాలెంటీర్ కాంపెయిన్





ములుగు/వెంకటాపూర్, అక్టోబర్11 (జనం సాక్షి): రామప్పలో వరల్డ్ హెరిటేజ్ వాలెంటీర్ కాంపెయిన్ కొనసాగుతోంది. శనివారం ఉదయం యోగ క్లాస్ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇంటాక్ కన్వీనర్, ప్రొఫెసర్ గాయత్రి, ఆర్కిటెక్చర్ టెంపుల్ డిజైన్స్ పైన ప్రొఫెసర్ పాండురంగారావు రీనవేషణ్ అండ్ రెస్టోరేషన్ ఆఫ్ కాకతీయ మాన్యుమెంట్స్ క్లాస్ తీసుకున్నారు.తర్వాత ప్రొఫెసర్ వి.రమణ మూర్తి,ఎన్ఐటి ప్రొఫెసర్ సివిల్ ఇంజనీరింగ్ హాస్పెట్స్ ఇన్ హెరిటేజ్ మెంట్మెంట్స్ అనే అంశం మీద క్లాస్ తీసుకున్నారు. తర్వాత టూరిజం డెవలప్మెంట్ ఇన్ తెలంగాణ అనే అంశం మీద డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ క్లాస్ తీసుకున్నారు. తర్వాత వాలంటీర్స్ అందరూ రామప్ప దేవాలయంలో పేరుని రంజిత్ కుమార్ గజ్జల బృందం వారిచే పేరుని నృత్యం మరియు పేర్ని లాస్యం ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను వాలంటీర్స్ మరియు జర్మనీకి చెందిన ఆరుగురు విదేశీయులు టెంపుల్‌కు వచ్చిన టూరిస్టులు అందరూ నృత్యాన్ని చూసి బాగా ఎంజాయ్ చేశారు.



## గిర్నిబావిలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల తనిఖీ

- **కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి**

**వరంగల్ ప్రతినిధి/దుగ్గొండి, అక్టోబర్ 11(జనంసాక్షి):** గిర్నిబావిలో గల మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల వసతి సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న భోజనం, తరగతుల నిర్వహణ, హాజరు పట్టికలు, విద్యా ప్రమాణాలు, శుభ్రత వంటి అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్బంగా విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. వసతి గదులు, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్ల పరిస్థితులు గురించి అడిగి వివరాలు తీసుకున్నారు. విద్యార్థులకు మంచి భోజనాన్ని వంట సరుకులను ఎప్పటికప్పుడు పండ్లు కూరగాయలు తాజాగా ఉండాలి వంటగది ఆయిల్ పప్పు వంటకు సంబంధించినవి నాణ్యతను ఉండేలా చూడాలని అన్నారు.భోజన నాణ్యతను పరిశీలించి ప్రతిరోజుమెనూ కచ్చితంగా పాటించాలని అన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. వసతి గృహంలో అమర్చిన ఫిర్యాదుల పెట్టెను తెరచి ఫిర్యాదులను పరిశీలించారు.



సైన్స్ ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరగా వెంటనే ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండుటకు చదువుతోపాటు క్రీడలు కూడా ఆడాలని, విద్యార్థుల కొరకు బాస్కెట్బాల్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు తాహసిల్దార్, రాజేశ్వర్ రావు, ప్రిన్సిపాల్,సిబ్బంది పాల్గొన్నారు.

## 48 గంటల్లో అరెస్టు చెయ్యకపోతే తీవ్ర పరిణామాలు

- **కేంద్రమంత్రి బండి సంజయ్**

**బెల్లంపల్లి, అక్టోబర్ 11, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారకులను 48 గంటల్లోగా అరెస్టు చెయ్యాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామంలో ఏట మధుకర్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అధైర్య పడవద్దని బీజేపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. మేము తలుచుకుంటే గీలీడర్లు ఎక్కడా తిరగ లేరని, మీరు రాష్ట్రంలో అధికారంలో ఉంటే మేము కేంద్రంలో అధికారంలో ఉన్నామని గుర్తుంచుకోవాలన్నారు. మధుకర్ ఆత్మహత్యకు కారకులైన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకువాలని డిమాండ్ చేశారు. మారుమూల మండలంలో కాషాయం జెండా కోసం పని చేసిన పేద మధుకర్ కుటుంబాన్ని చూస్తే చాలా బాధగా ఉందని అన్నారు. ఎంతో కష్టపడి ఇల్లు కట్టుకున్నా ఇంటికి తలుపులు లేవని, పరదాలు పెట్టుకొని జీవనం సాగిస్తూ



కమలం పువ్వు గుర్తు కోసం పోరాటం చేసిన మధుకర్ పోరాట స్ఫూర్తి గొప్పదని అన్నారు. మధుకర్ ఆత్మహత్యకు కారకులను 48 గంటల్లోగా అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచె వరకు పోరాటం ఆగదు

- **ఎన్నికల కోడ్ ముందు లబ్ధిదారులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి**
- **దశలవారీగా ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తున్నాం**
- **సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండీ యాకుబ్**



**తొర్రూరు, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** తొర్రూర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అధికారులు నిలబెట్టుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకుబ్ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలో గోపాలగిరి రోడ్డు లో నిర్మించిన 284 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంచాలని సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ అనంతరం రెండో విడత డబల్ బెడ్ రూమ్ ల దగ్గర లబ్ధిదారులందరితో కలిసి నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ తోరూర్ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకుబ్ లు మాట్లాడుతూ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచేవరకు పోరాటం ఆగదని, అధికారుల మాట ప్రకారం ఎన్నికల కోడ్ తర్వాత అని హామీ ఇచ్చిన హామీని అధికారులు లబ్ధిదారులకు ఇల్లు పంచి మాట నిలబెట్టుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ మిగతా 5లో..

## 13 నుండి ప్రజావాణి పునః ప్రారంభం



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (జనం సాక్షి) :** కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 13 వ తేదీ నుంచి ప్రజావాణి కార్యక్రమం పున ప్రారంభం అవుతుందని కలెక్టర్ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9 వ తేదీ నుంచి ఎన్నికల నామినేషన్ కార్యక్రమం ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని, కొద్ది రోజుల క్రితం కలెక్టర్ తెలిపారు. కానీ హైకోర్టు ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్ పై 4 వారలపాటు స్టే ఇచ్చింది. దీంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తిరిగి దరఖాస్తులు స్వీకరించుకునేందుకు తిరిగి ప్రజావాణి కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

**పాక్స్ చైర్మన్ ఇప్పు మొండయ్య**



**మల్హర్,అక్టోబర్ 11(జనంసాక్షి):** మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల శ్రీనివాస్ ఇటివల బైక్ ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న వెంటనే తాడిచెర్ల పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య శనివారం వారి నివాసానికి వెల్లి పరమార్షించి ఆరోగ్యవిషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరికీ ఎలాంటి ఆపదలు వచ్చిన నేనున్నానాని ముందు నడుస్తున్న పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య పలువురు ప్రశంశిస్తున్నారు. ప్రస్తుత ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగ కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరిని నాట్య కళ ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** స్థానిక ఏవివి ఉన్నత పాఠశాల వరంగల్ లో నటరాజ కళా కృష్ణ నృత్య జ్యోతి అకాడమీ ప్రధాన కార్యదర్శి గజ్జెల నవ్యజ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పేరిణి నాట్యకళ ఉచిత శిక్షణా శిబిరం-2025 ఏ వి ప్రాంగణంలో ప్రారంబించడం జరిగింది. ఈ నాట్య శిక్షణ కార్యక్రమాన్ని ఏవి.వి హై స్కూల్ ప్రిన్సిపల్. ఏ బుజంధర్ రెడ్డి శిక్షణ ప్రారంభిస్తూ మాట్లాడుతూ పేరిని నాట్యాచార్యుడు రంజిత్ కుమార్ మా విద్యార్థి , మా కళాశాల పేద విద్యార్థులకు ఉచితంగా పేరిణి నాట్యంలో శిక్షణ ఇవ్వడం మాకు ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు. అనంతరం రంజిత్ కుమార్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు నటరాజ స్వామికి పూజ చేసి ఈ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి అధ్యాపకులు వాసుదేవ్, కె. సునీల్, వ పేరిణి నాట్యంలో శిక్షణను అందించే యువ అధ్యాపకులు కుమారి బండారి వైష్ణ వి, కుమారి పల్నాటి శ్రీజ, తోడెంగ సంతోష్ పాల్గొన్నారు. 15 రోజుల ఈ శిక్షణ శిబిరంలో 60 మంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారు.

## కల్లెడలో ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

**పర్వతగిరి , అక్టోబర్ 9 (జనంసాక్షి):** మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన మద్దెల శ్రీనివాస్ గౌడ్ (42) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు వేసిన పంటకు దిగబడి రాక వ్యవసాయం కోసం తెచ్చిన అప్పులు ఎక్కువ కాగా ఆర్థిక ఇబ్బందులతో తన ఇంటిలోనే ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం బుధవారం రాత్రి అందరూ తిని పడుకున్నాక రాత్రి 10 గంటలకు తన ఇంటిలోనే సజ్జకు టవల్తో ఉరి వేసుకోగా ఉదయం తెల్లవారుజామున భార్య మంజుల రెండు గంటలకి లేచి చూడగా ఇంటిలోన తన భర్త ఉరివేసుకొని మరణించాడని తెలిపింది మంజుల దర్యాప్తుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం

- **బీసీ ఆజాద్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కాట్రేవుల సింహాద్రి**



**భూపాలపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో చదివే 25 వేల పైగా విద్యార్థులకు సంబంధించి 180 కోట్ల బకాయిలు ప్రభుత్వం రెండు సంవత్సరాల నుండి విడుదల చేయకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరమై అవకాశం ఉందని వెంటనే బకాయిలు విడుదల చేయాలని బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కాట్రేవుల సింహాద్రి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను పాఠశాలకు రావద్దని వారికి లెటర్లు రాశారని దీనితో 25 వేల పైగా ఎస్సీ, ఎస్టీ బీసీ విద్యార్థులు పాఠశాలకు రాకుండా ఇంటికాడ ఉండి పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని అన్నారు. రాష్ట్రంలో 238 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఉన్నాయని వాటిలో సుమారు 7000 మంది ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని ఆయా స్కూల్కి ప్రభు త్వం ఫీజులు చెల్లించాలని అయితే 23-24 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఈ స్కీం కింద చెల్లించాల్సిన బకాయిలు ప్రభుత్వం చెల్లించలేదని దీంతో రాష్ట్రవ్యాప్తంగా 1080 కోట్లు బకాయిలు పెరిగిపోయానే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం కమిటీ చెబుతుంది. ప్రభుత్వ నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పాలాది బాలరాజు మృతుల కుటుంబాలను పరామర్శించారు

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 10 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో మారపాక రవి, మరపాక అన్వేష్ వేరు వేరు కారణాలతో ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయ కుడు అక్కెనపల్లి బాలరాజు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశానుసారం బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని అందివ్వడమే ధ్యేయంగా మారపాక రవి,మరపాక అన్వేష్ ఇంటిని సందర్శించి, రవి, అన్వేష్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం చొప్పున 100 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు అక్కెనపెల్లి భిక్షపతి, మేకల మలేష్, మరపాక మనోహర్, స్టేషన్ ఘనపూర్ ఎస్టి సెల్ అధ్య క్షుడు జయపాల్ నాయక్, స్టేషన్



ఘనపూర్ బిఆర్ఎస్ యూత్ నాయకుడు గుగులోత్ సమ్మన్న, తాటికొండ యూత్ అధ్యక్షుడు రవి యాదవ్, ముక్కుముల రాజు యాదవ్, బిఆర్ఎస్ యూత్ ఉప అధ్యక్షుడు, బండ సంపత్ యాదవ్, సాయిరెడ్డి బాలరాజు, మరపాక సంపత్, ఉబ్బని రాజు, తాటికొండ రమేష్ యాదవ్, మారపాక ప్రశాంత్ రాజ్, మారపాక నాగరాజు, మర పాక రాజు, మారపాక ఎల్లస్వామి, మారపాక ప్రమోద్, మారపాక రాంచంద్రు, పెరబోయిన కుమార్, యాదవ్, మరపాక అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం




**నర్సంపేట అక్టోబర్ 11 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణంలోని విజ్ డమ్ పాఠ శాల హాస్టల్ బాలబాలికలకు స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్" ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం, అక్టోబర్-11" సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ జావిద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వా హకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆడపిల్లలు దయిర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. ప్రతీ రోజు ఏదో ఒక మూల ఆడపిల్లలపై అఘాయిత్యాలు నిత్య కృత్యం గా జరుగడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలు సమస్యలు వచ్చినప్పుడు ఎదిరించే స్థాయికి ఎదగాలని, అలాగే సమస్యలు చెప్పుకుంటేనే పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. ఆడపిల్లలకు ప్రత్యేకంగా చట్టాలు రూపొందించ బడ్డాయని, బాలల చట్టాల పైన అవగాహన పెంచుకొని సమస్యలు పరిష్కరించు కోవాలని కోరినారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, ఫోక్సో (లైంగిక వేధింపుల) చట్టం. బాలల న్యాయ చట్టం మొదలు తదితర చట్టాలు ప్రత్యేకంగా రూపొందించ బడ్డాయని తెలియజేశారు. ఆడపిల్లలు ఎప్పుడు ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురయినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్-1098 ,పోలీస్-100 టోల్ ఫ్రీ నంబర్స్ కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి రక్ష ణ పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హాస్టల్ బాలబాలికలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కృష్ణంరాజు



**ఖానాపూర్ అక్టోబర్ 11 (జనంసాక్షి):** నిరుపేద యువతి వివాహ భోజనానికి సరిపడా బియ్యం అందజేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నాడు ఓకేఆర్ ఫౌం డేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్డేపల్లి కృష్ణంరాజు. శనివారం ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ కాలనీలో నివాసముంటున్న కట్కాపురం శ్రీవాణి నివాసానికి వెళ్లి బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ కాలనీవాసుల తోపాటు ఓ కే ఆర్ ఫౌండేషన్ మిత్రులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్ వనం రామరాజు మృతి



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** వరంగల్ తూర్పు నియోజక వర్గం లోని రంగసాయిపేట ప్రాంతానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ అజంతా ఫోటో స్టూడియో యజమాని వనం రామరాజు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఫోటోగ్రఫీ రంగంలో సుమారు 30 సంవత్స రాలుగా రంగసాయిపేట శంభునిపేట మొదలైన ప్రాంతాల ప్రజలకు సుపరిచితుడైన రామరాజు మృతి పట్ల స్థానికులు తీవ్ర విషాదంలో ఉన్నారు .వనం రామరాజు ఫోటోగ్రాఫర్ గానే కాకుండా రిటైర్డ్ ఉపాధ్యా యుడు ఆడెపు రవీందర్ రచించి దర్శకత్వం వహించిన నటించిన సీతా శ్రీరామ్ సినిమాతో పాటు సంక్రాంతి, దీపావళి, హెూలీ మొదలైన షార్ట్ ఫిలిమ్స్ కు స్టిల్ ఫోటోగ్రాఫర్ గా పని చేశాడు. అంతేకాకుండా పలు వీడి యోలకు ఎడిటింగ్ చేసి చక్కని గుర్తింపు సంపాదించిన రామరాజు మృతి పట్ల రంగశయపేట వాసులే కాకుండా వరంగల్ నగరంలోని ఆయన మిత్రులు, ఫోటోగ్రాఫర్లు, పలువురు రామరాజు మృత మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అంగన్వాడి కార్యకర్త సూచనలు పాటించాలి

- **సూపర్వైజర్ శ్యామల**



**ఖానాపూర్ అక్టోబర్ 11 (జనంసాక్షి) :** గర్భిణీ స్త్రీలు, పిల్ల తల్లులు అంగ న్వాడీ కార్యకర్త సూచనలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూపర్వైజర్ శ్యామల అన్నారు. సాయి నగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం వారోత్సవాలలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి కేంద్రం పరిధిలోని చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని ప్రభుత్వం అందిస్తున్న పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారు లు, పిల్ల తల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

**భూపాలపల్లి , అక్టోబర్ 11 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించినటువంటి సమాచార హక్కు చట్టం వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడుతూ .. సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను తెలియజేస్తూ అధికారులతో ప్రతిజ్ఞ చేశారు. సమాచార హక్కు చట్టం అనేది ప్రజాస్వామ్య భారతదేశంలో పారదర్శకత మరియు జవాబుదారీతనానికి ఒక బలమైన సాదనంఅని అన్నారు . ఈ చట్టం ప్రజలకు తమ హక్కులను తెలుసుకునే ప్రభుత్వ విధానాల గురించి సమాచారం పొందే అవకాశాన్ని



కల్పిస్తుందన్నారు . ఇది ప్రజల సాధికారతకు ప్రభుత్వంలో విశ్వాసాన్ని పెంపొందించడానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది భూపాలపల్లి ఏరియా లో ఈ చట్టాన్ని అమలు చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటుంది అని అన్నారు . 2024 సంవత్సరంలో, భూపాలపల్లి ఏరియా లో మొత్తం 44 దరఖాస్తులు వచ్చాయి అని , వీటిలో 43 దరఖాస్తులు సకాలంలో పరిష్కరించబడ్డాయని తెలియజేశారు . అదేవిధంగా, 2025 సంవత్సరంలో మొత్తం 38 దరఖాస్తులు వచ్చాయని , వీటిలో 37 దరఖాస్తులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జిఎం ఎస్ కవీంద్ర, ఏజిఎం సివిల్ రవికుమార్, డీజీఎం ఫైనాన్స్ పి.రాజేశ్వర్ , ఏజిఎం మాల ఎర్రన్న . పర్సనల్ మేనెజర్ కావూరి మారుతి, పర్సనల్ ఆఫీసర్, విశ్రాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ధన-ధాన్య యోజన పథకం రైతులకు ఉపయోగకరం

## కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ప్రసూన

**బెల్లంపల్లి, అక్టోబర్ 11, (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధన - ధాన్య యోజన కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరమని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ప్రసూన అన్నారు. శనివారం ప్రధాన మంత్రి ధన ధాన్య ప్రారంభ కార్యక్రమం రైతులకు ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు. రైతులకు ఈ పథకం ద్వారా అందే ప్రయోజనాలు, వ్యవసాయ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ సహకారం వివరించారు. ఈసందర్భంగా ప్రసూన మాట్లాడుతూ పథకంలో ప్రభుత్వ సహాయం, పప్పుధాన్యాల ప్రాముఖ్యత, ఉత్పాదకత గురించి అవగాహన కల్పించారు. రైతులకు కృషివిజ్ఞాన కేంద్రం అందిస్తున్న సలహాలు, సేనల గురించి అవగాహనా కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. అనంతరం ఉత్తమ రైతు పుస్కురి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రైతులు పప్పు దాన్యాల పంటల్లో స్వయం సమృద్ధి సాధించాలని, భూసార పరీక్షలు చేయుంచుకోవాలని, కృషి విజ్ఞాన కేంద్రం సేవలను అందిపుచ్చుకోవాలని సూచించారు. తిరుపతి మాట్లాడుతూ రైతులు శాస్త్రీయంగా పంటలు పండిం చాలని, సహజ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, శాస్త్రవేత్తల సలహాలు పాటించాలని రైతులకు సూచించారు. వివిధ పంటల్లో పాటించాల్సిన మెళకువల గురించి శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె బెల్లంపల్లి శాస్త్రవేత్తలు డా? ప్రేయసుగంది, డా?



మాహేశ్, సవతి, రామతి సాధ్వి, నాగరాజు, సలహదారు గోనె శ్యాంసుందర్ రావు, బాలికెట్ట తిరుపతి, కొమురంభీం సేంద్రీయ ఉత్పత్తిదారుల ఏరస్పర సొసైటీ డైరెక్టర్ శ్రీ. బాలాజీ, డిఏఈఎస్ఐ శిక్షణ పొందుతున్న ఇన్పుట్ డీల్డర్లు, మీడియా ప్రతినిధులు, కెవీ బెల్లంపల్లి బోధనేతర సిబ్బంది, మంచిర్యాల, అసిఫాబాద్ జిల్లాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి

## గుణపాఠం తప్పదు

- కాంగ్రెస్ అంటేనే మోసానికి ప్రతిరూపం
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలి
- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న

**చెన్నారావుపేట, అక్టోబర్ 11, (జనంసాక్షి):** బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని కాంగ్రెస్ అంటేనే మోసానికి ప్రతిరూపం అని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆరు గ్యారెంటీల లాగే కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్ల డ్రామాను ఆడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట ప్రేమ చూపిస్తుందని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో 9తో నాటకం ఆడుతూ చెల్లని జీవో ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా బీసీ కులాలు తిరగబడతారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతారని మండిపడ్డారు. బీసీ బిడ్డల నోటికాడి బుక్కను గుంజుకోవద్దని బీసీ రిజర్వేషన్లతో నయవంచన చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల నాయకులు తూటి శ్రీను, మాజీ సర్పంచ్ లు కుండె మల్లయ్య, హంస విజయరామ రాజు, పాల్గొన్నారు.



# బాకీ కార్డులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, అక్టోబర్ 11, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం లో శనివారం బెల్లంపల్లి మాజీ ఎమ్మె ల్యే దుర్గం చిన్నయ్య ఇంటికి తిరిగి బాకీ కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడానికి గ్యారెంటీ కార్డు ద్వారా అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా అమలు చేయకుండా ఇంటింటికి లక్షలాది రూపాయలు బాకీ పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో ఓట్ల ద్వారా తగిన బుద్ధి చెప్పాలని సూచించారు.

# స్టార్ పిల్లల, జనరల్ హాస్పిటల్ భూపాలపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

భూపాలపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి): స్టార్ పిల్లల జనరల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిర భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజు నగర్ లో గల హాస్పిటల్ వారు భూపాలపల్లి మండల్ గొర్లవీడు గ్రామంలో డాక్టర్ గోపీచంద్, పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు , డాక్టర్ రవి చందర్ , జనరల్ ఫిజీషియన్ లు ప్రత్యేకంగా గొర్లవీడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం లో నిర్వహిస్తూ ఆ గ్రామంలో ఉన్న పిల్లలకు పెద్దలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ వివిధ పనుల్లో పడి ఉరుకుల పరుగుల జీవితాలతో ప్రతి ఒక్కరు వారి ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని, వారి ఆరోగ్య రక్షణ ధ్యేయంగా స్టార్ హాస్పిటల్ వారు ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు గొర్లవీడు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు వినియోగించుకోవాల్సిందిగా గ్రామ, గ్రామ సమీప ప్రాంత ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నారు.

# భూపాలపల్లి ఏరియాను సందర్శించిన సోలార్ జిఎం బీ. సీతారామం



**భూపాలపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగోణి సోలార్ జిఎం బి. సీతారామం భూపాల్ పల్లి ఏరియాలోని 10 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టును పరిశీలించారు . నూతనంగా చేపట్టబోయే ఇంకొక 10 మెగావాట్ల స్థలాన్ని, పరికరాలను, ప్రాజెక్టు కావలసిన సలహాలు సూచనలు అధికారులకు వివరించారు. భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో , ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి , మర్యాదపూర్వకంగా, బీ. సీతంరామం కు శాలువ కప్పి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు మాల ఎర్రన్న, కావూరి మారుతి .బి అప్పారావు, జి. వేణు, గోపినాథ్, రాహుల్ పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలి

- జిల్లా బీసీ సంఘాల నాయకులు




**నిర్మల్ బ్యూరో, అక్టోబర్11,(జనంసాక్షి):** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఈనెల 14న చేపడుతున్న రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని జిల్లా బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడారు. అగ్ర కులాలు వారు ఓర్వలేక హైకోర్టులో కేసు వేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మిస్తూ.. రాజకీయ డ్రామా చేస్తుందని మండిపడ్డారు. రాజకీయంగా బీసీలను ఎదగకుండా అడ్డుపడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా వెనుకకు నెట్టుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు, బంద్ లు పాటిస్తూ.. ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్, బీసీ సంఘం జాతీయ నాయకులు అప్క గజేందర్ యాదవ్, బీసీ నాయకులు అనుముల భాస్కర్, డాక్టర్ కత్తి కిరణ్, కిషన్ , అశోక్ నాయక్ , ప్రశాంత్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సామూహిక వివాహాలకు

## నాతరి స్వామి విరాళం

**బెల్లంపల్లి, అక్టోబర్ 11, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత సామూహిక వివాహాలకు శనివారం టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి 21000 రూపాయల విరాళం అందించారు. సేవా కార్యక్రమాలకు విరాళాలు అందించి సామాజిక కార్యక్రమాల్లో ముందుటున్న నాతరి స్వామికి తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రత్నం రాజన్న, రంగ రామన్న, గెల్లి జయరాం యాదవ్, గరిగే రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## వాగ్దేవిలో కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ ప్రారంభం




**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 11 (జనం సాక్షి)** వాగ్దేవి కాలేజీ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ కే సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ 2025-26 మూడు రోజుల పాటు నిర్వహించే ఆటల పోటీలు శనివారం నగరంలోని బొల్లికుంట వాగ్దేవి కళాశాలలో ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు అట్టహాసంగా టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ వి రామచంద్రం, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ వై వెంకయ్య వాగ్దేవి కాలేజస్ డైరెక్టర్ వాణి దేవి, డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, మామునూర్ సిఐ ఓ రమేష్, ఇంతేజార్ గంజ్ సీఐ సుకుర్ లు పాల్గొని క్రీడలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ టోర్నమెంట్ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల నుండి క్రీడాకారులు వివిధ క్రీడలలో కోకో, వాలీబాల్, హ్యాండ్ బాల్, బాస్కెట్బాల్, చెస్, సాఫ్ట్బాల్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, క్రాస్ కంట్రీ మొదలగు క్రీడలలో పాల్గొనేందుకు దాదాపు అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని కాకతీయ యూనివర్సిటీ టీం కు సెలెక్ట్ చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. దీనికి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పోలే లక్ష్మీపతి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల నుండి ఫిజికల్ డైరెక్టర్లు, వివిధ కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

## రూ. 2 లక్షలు రుణమాపీ చేసింది కాంగ్రెస్సే



**పాలకుర్తి, అక్టోబర్ 11( జనంసాక్షి)** రాష్ట్రంలో రైతుల రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిం దని ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమేనని. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. శని వారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణతో కలిసి కుమారస్వామి మాట్లాడారు. రాష్ట్రంలో పదేళ్లలో చేయలేని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదిలోనే పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. ముఖ్యంగా నిరుపేదలకు సన్నబియ్యం పథకం ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు. ఏక కాలంలో రూ.2లక్షల రుణామాఫి చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. అంతే కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీపై బురదచల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు పోగు శ్రీనివాస్, మాజీ జెడ్పీకోఆప్షన్ సభ్యుడు మదార్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, లావుడ్యా భాస్కర్, మంజుల, గాదెపాక భాస్కర్, పెనుగొండ రమేష్, బొమ్మగాని భాస్కర్, నలమాస రమేష్ ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు అక్కెనపల్లి బాలరాజును సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 11 ( జనం సాక్షి )** : తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, మండలం లోని తాటికొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అక్కెనపెల్లి బాలరాజును శనివారం తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. జనగాం జిల్లా ఏర్పాటయి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్ ఎన్ ఆర్ గార్డెన్స్ లో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని,పోరాటం చేసి సాధించిన జనగాంజిల్లా,సుమారు 500 రోజుల సుదీర్ఘ ప్రజా పోరాటం ఫలితంగా ఏర్పడింది. ఈ సందర్భంలో ఆ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకా రులను సన్మానించడం జరిగింది. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఈ సందర్భంగా ఉద్యమకా రుడైన అక్కినపెల్లి బాలరాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడు తూ తెలంగాణ ఉద్యమ సమయంలో చేసిన పోరాటా లను,జనగామ జిల్లా ఏర్పాటులో చేసిన పోరాటాలను గుర్తించి తనను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్థిక సాయం అందజేసిన పంచాయతీ సిబ్బంది



**పర్వతగిరి అక్టోబర్ 10 (జనం సాక్షి)**పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామపంచాయతీ సిబ్బంది వడ్డే కుమారస్వామి ఇటీవల అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సిబ్బందిలు మరియు సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు కలిసి కుమారస్వామి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నగరకంటి రామ్ చందర్ మాట్లాడుతూ కుమారస్వామి అకాల మరణం మమ్మల్ని కలిచివేసిందని మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సిబ్బందులకు ఎవరికైనా ఏమైనా జరిగిన పంచాయతీ సిబ్బంది సమస్యల పైనా ముందుండి పోరాడేవారని అన్నారు రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణలిగ్రామ పంచాయతీ సిబ్బందుల సమస్యల పరిష్కారానికి ఈనెల 24,25తేదిలలో మహబూబాబాద్ జిల్లా మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్ ను పర్వతగిరి మండల కేంద్రములో మండల అధ్యక్షులు సిఐటియు అనుబంధ సంస్థల నాయకులతో కలిసి పర్వతగిరి గ్రామ పంచాయతీ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం బాధ్యులు మండల అధ్యక్షుడు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది హక్కుల కోరకు జరిగే మహాసభను గ్రామ పంచాయతీలలో పనిచేసే ప్రతి హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## కాంతమ్మ చిత్ర పటానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే గండ్ర



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ, చికిత్స పొందుతూ ఇటీవలె మృతి చెందగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శనివారం ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డిని పరామర్శించడానికి హన్మకొండలోని తన నివాసానికి భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరై ఆయన తల్లి చిత్ర పటానికి పూలు చల్లి, నివాళులు అర్పించగా, వారి వెంట భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు, మహబూబాద్ శాసనసభ్యులు రామచంద్ర నాయక్, మహబూబ్బాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## రాత్రి 11 లోపు షాపులన్నీ మూసివేయాలి ఆత్మకూరు సిఐ సంతోష్

**ఆత్మకూర్, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలంలోని గుడెప్పాడ్ సెంటర్లో ఉన్న షాపు యజమానులందరూ రాత్రి 11 లోపు మూసివేయాలని షాపు యజమానులకు ఆత్మకూరు సిఐ సంతోష్ పిలుపునిచ్చారు.నేరాల నియంత్రణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మండలంలో ఎలాంటి నేరాలకు తావు లేకుండా ఉండాలంటే వివిధ షాప్ యజమానులు అందరూ సమయపాలన పాటించాలని రాత్రి వేళలో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి గుడెప్పాడ్ సెంటర్లో షాపుల వద్ద ఉండి వారెవరో తెలియాలంటే ఎలాంటి నేరాలు జరగకుండా షాప్ యజమానులు అందరూ రాత్రి 11 లోపు మూసివేయాలని అప్పుడే గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే మేము పెట్రోలింగ్ చేసి అనుమానాస్పద వ్యక్తులను వారిని అదుపులో తీసుకొని విచారిస్తే అసలు వాస్తవాలు బయటికి వస్తాయని సెంటర్లో ఎలాంటి దొంగతనాలకు తావు లేకుండా ఉంటుందని షాపు యజమానులందరూ సహకరించాలని ఆత్మకూరు సిఐ సంతోష్ తెలిపారు.



## పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్క నాటాలి

### వన ప్రేమికుడు నల్గొండ సమ్మయ్య



**జనం సాక్షి నెక్కొండ,**నెక్కొండ మండలం కేంద్రంలోని నాగారం గ్రామంలోని స్మశాన వాటికలో గత సంవత్సరం కీ"శే"లు జల్లే కనకమ్మ దశ దిశ కర్మ సందర్భంగా మాజీ సర్పంచ్ జల్లే సుదర్శన్ స్థానిక రేషన్ డీలర్ పూలమ్మ మాజీ మిల్టెంట్ జల్లే బిక్షపతి, సూరమ్మ వారి ఆధ్వర్యంలో వారిచే వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నాగారం స్మశాన వాటికలో మొక్కలను నాటించడం జరిగింది. ఈ రోజు సంవత్సరీకం సందర్భంగా మొక్కలను సంరక్షిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలి అన్నారు. నాటడమే కాదు బాధ్యతగా వాటిని సంరక్షించాలన్నారు. ఈ స్మశాన వాటికలో నాడు నాటిన మొక్కలన్ని పెరిగి వటవృక్షాలు కావాలని ప్రజలకు పక్షులకు మంచి వాతావరణం అందించడానికి భవిష్యత్ తరాలకు ఉపయోగ పడడం కోసం వట వృక్షాలు కావాలని భగవంతుని వేడుకున్నారు. కనకమ్మ మా మేనత్తమ్మ కల్మిషం లేని మృదు స్వభావి నా తోబుట్టు నా ఇద్దరు చెల్లెలను కోడలుగా చేరదీసుకుని కన్న బిడ్డలుగా సాదిఆదరించి బంధువులను అభిమానించి రుగైపోయిన ఆ మాతృ మూర్తినీ స్మరించి వన ప్రేమికుడు సమ్మయ్య ఘన నివాళులర్పించారు.

## సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 11(జనం సాక్షి )** ఖానాపూర్ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇద్రిస్ గత నెల ముఖ పక్షవాతంతో అనారోగ్య పాలై ఓ నిజాంబాద్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది ఇటీవల ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శనివారం పట్టణంలోని మొగల్ పుర లోని నివాసంలో కలిసి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకొని ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండి చికిత్స తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఇంటికి వచ్చి పరామర్శించి ధైర్యం ఇచ్చినందుకు కుటుంబ సభ్యులు వారి నీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొరికినేని దయానంద్ ఖానాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు యూసుఫ్ అహ్మద్ ఖాన్, ఆత్మ కమిటీ చైర్మన్ తోటా సత్యం, సింగంం లక్ష్మీపతి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ జామా మస్జిద్ అధ్యక్షులు మహమ్మద్ జహీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, మైనారి టీపట్టణ అధ్యక్షులు నాయకులు మహమ్మద్ ముషీంగ్,పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చిత్తశుద్ధితో అమలు చేయాలి

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 11 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ పేరుతో ప్రభుత్వ కల్పనలు చూపుతూ మోసం చేస్తుందని పాలక ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి లేదని బిఆర్ఎస్ పార్టీ దుగ్గొండి మండల శాఖ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు అన్నారు. శనివారం వరంగల్ జిల్లా దుగ్గొండి తెలంగాణ జంక్షన్ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినేరాజేశ్వర్ రావు పాల్గొని మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బీసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసానికి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అమలుపైన కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని



బీసీలను మోసం చేస్తున్న రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్ బిజెపి రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రాజకీయ విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలి . అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లులు ఆర్డినెన్సులు గవర్నర్ వద్ద రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండగా కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా జీవో నెంబర్ 9 విడుదల చేసి నేడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేసిందన్నారు. నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి మాట్లాడుతూ గౌరవ హైకోర్టు సుప్రీంకోర్టులో జీవో నెంబర్ 9 నిలబడదని తెలిసి కూడా ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ ఇచ్చి బీసీలకు అవమానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బిజెపి రెండు జాతీయ పార్టీలు పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్ ప్రకారం రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట యూత్ కన్వీనర్ శాన బోయినరాజ్ కుమార్, క్లస్టర్ ఇన్చార్జులు శంకేసి కమలాకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు రాంబాబు, ఉపాధ్యక్షులు కామిశెట్టి ప్రశాంత్, మండల పార్టీ అధికార ప్రతినిధి గుండెకారి రవికుమార్, మండల నాయకులు బొమ్మగాని వెంకటేశ్వర్లు, దుగ్గొండి గ్రామ పార్టీ అధ్యక్షులు కూస రాజు, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అక్బర్ బాషా, మండల నాయకులు తొగరు వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచె వరకు పోరాటం ఆగదు

ఇల్లు నిర్మాణం పూర్తయి సరైనటువంటి రక్షణ లేక శిథిలావస్థకు చేరుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇండ్లు పూర్తయి సుమారు నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా కూడా ఇండ్లు పంచడం లేదని, కాంగ్రెస్ హయాంలోనైనా ఇండ్లు పంపిణీ చేస్తారా లేదో అని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారందరికీ పంచాలని లేనియెడల పోరాటం దశలవారీగా ఉదృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు డోనుక దర్గయ్య, జమ్మల శ్రీను, రవి, సోమయ్య, అమీర్, పంపన శోభ, ఎడ్ల ధర్మయ్య, సాయిలు, వరలక్ష్మి, శ్రీలత, షమీన, అరుణ,అమీనా, గుజ్జ రేణుక, భవాని నాగమణి రాధ, రేవూరి శ్రీను, అఖిల్, బండి వసంత, మంగళపల్లి కృష్ణ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏట మధుకర్ ఆత్మహత్యకు ఎమ్మెల్యే బాధ్యత వహించాలి

**మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**



**బెల్లంపల్లి, అక్టోబర్ 11, (జనంసాక్షి) :** వేమనపల్లి మండలం నీల్వాయిలో కాంగ్రెస్ నాయకుల అక్రమ కేసుల వేధింపుల కారణంగా ఆత్మహత్య పాల్పడ్డ బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్యకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ బాధ్యత వహించాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. శనివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ అనుచరుల వేధింపులతోనే వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామంలో మధుకర్ గారు ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ అండదండలతో ఎమ్మెల్యే అనుచరులు ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. గతంలో గడ్డం వినోద్ మంత్రిగా ఉన్న సమయంలో కూడా వేమనపల్లి మండలంలో దుర్గం శివరాం అనే నాయకున్ని ఇలాగే వేధించి పొట్టన పెట్టుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు మధుకర్ రాజకీయ బలవన్మరణానికి కారణమైన కాంగ్రెస్ నాయకులను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి, వారిపై చట్టరీత్యా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మధుకర్ రాజకీయ బలన్మరణానికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించండి

**వైద్యాధికారి డా, ప్రదీప్ రెడ్డి**



భీమదేవరపల్లి, అక్టోబర్ 11 (జనం సాక్షి) : పోలియో నిర్మూలనలో భాగంగా అక్టోబర్ 12న పోలియో దినం నిర్వహించనున్నట్లు భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఐదేళ్లలోపు వయసున్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో వ్యాధిని దేశం నుండి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు.గ్రామంలోని ఆశా,అంగన్వాడీ, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో ప్రతి ఇంటిని సందర్శించి చుక్కలు వేయించే ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పోలియో లేని ఆరోగ్యవంతమైన భారతదేశం నిర్మాణంలో ప్రతి కుటుంబం సహకరించాలని వైద్యాధికారి పిలుపునిచ్చారు.

# 2024 డీఎస్సీ టీచర్ల వార్షికోత్సవ సంబురాలు

**కేక్ కట్ చేసిన ఎంఈఓ బైరి సరళ**



చెన్నారావుపేట, అక్టోబర్ 11 (జనం సాక్షి): డిఎస్సీ 2024 లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియామకం అయి చెన్నారావుపేట మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యాబోధన చేస్తూ ఏడాది సర్వీస్ పూర్తి చేసుకున్న సందర్భంగా ఉపాధ్యాయులు సంబరాలను జరుపుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాధికారిని బైరి సరళ ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ, పాపయ్యపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావుల సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో నూతన ఉపాధ్యాయులు బొమ్మెర సతీష్, జక్కుల అశోక్, అంబటి అక్షయ, వనిత, మహేష్, రాజు, పరమేశ్వర్, మధుబాబు, శ్వేత శ్రీ, మండల ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# బాలికలు హక్కులను తెలుసుకుని ముందుకుసాగాలి

**అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జూనియర్ సివిల్ జడ్జి దిలీప్ కుమార్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** బాలికలు హక్కులను తెలుసుకుని ముందుకుసాగాలని, అంతర్జాతీయంగా బాలికల దినోత్సవం జరుగుతుంది అంటేనే బాలికలకు, వారి హక్కులకు ఎంతో ప్రాధాన్యత ఉందని ప్రిన్సిపల్, జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం భూపాలపల్లి కేజీబివి పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన జడ్జి మాట్లాడుతూ బాలికలు నేడు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని, సక్సెస్ స్టోరీలను సెలెబ్రేట్ చేసుకునే స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో అతిధిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల పాల్గొని మాట్లాడుతూ సమాజంలో పాతుకుపోయి ఉన్నటువంటి దురాచారాలను అధిగమించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బోర్డు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న 140 మంది విద్యార్థినులకు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాసచారి, జడ్జిల చేతుల మీదుగా ప్యాడ్ లు, కంపాక్స్ బాక్సులు, పెన్నులు బహుమతిగా ప్రధానం చేశారు.

## ఘనంగా శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి కళ్యాణం



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 11 ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రోజును పురస్కరించుకొని శ్రీస్వామివారి కల్యాణము వేద మంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.వివిధ గ్రామాల నుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలోపాల్గొ న్నారు.కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవా లయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు గణగోని రమేశ్,డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, తాళ్లపెల్లి బిక్షపతి,దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, సూప రిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెం ట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, మహేష్, రాజ శేఖర్, అన్నప్ర సాద దాతలు నాగేశ్వర్ రావు - విజయలక్ష్మి, బోల్గాం శివశంకరయ్యా - నాగేంద్రమ్మ, సిహెచ్ నాగేశ్వర్ - ఉమారాణి,వలబోజు వెంకటేశ్వర్లు - పద్మావతి వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# అర్హత లేని వారిచే వైద్య చికిత్సలు చేయించుకుని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

**ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్ర మిశ్రా**

**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 11(జనంసాక్షి) :** మారుమూల ప్రాంతాలలో నివసించే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో, పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రాజెక్టు నగర్ లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను నిర్మించామని ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రమిశ్రా తెలిపారు. ప్రాజెక్ట్ నగర్ లోఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ప్రారంభించి సిబ్బందితో మాట్లాడుతూ, అర్హత కలిగిన వైద్య సిబ్బంది ఉంటారని, ప్రజలు వీరి వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అర్హత లేని వారిచే వైద్య చికిత్సలు చేయించుకుని ప్రాణాల మీదికి



తెచ్చుకోకూడదని వివరించారు. తర్వాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయుష్మాన్ ఆరోగ్యం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు సమయపాలన పాటించాలని పోషకాహార ప్రాముఖ్యతను వివరించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏటూరు నాగారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కాంత్ కుమార్, పసర ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ మధు, ఏఈ జ్యోతి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్ లెవెల్ సుహానా, హెల్త్ ప్రొవైడర్ ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ కమల, సమ్మిరెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.